# నవతరం

తెలంగాణ రౌండప్

మంగళవారం | 27-01-2026 | పేజీలు : 4


## దేశ భద్రతకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి

**సురక్షిత నగరంగా నిలబెట్టడానికి పోలీసు శాఖ కృషి**
**గణతంత్ర వేడుకల్లో నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్**



హైదరాబాద్ నవతరం

దేశ భద్రత కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను దేశంలోనే కాదు.. అంతర్జాతీయ స్థాయిలో సురక్షిత నగరంగా నిలబెట్టడానికి పోలీసు శాఖ కృషి చేస్తోందని సీపీ సజ్జనార్ తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

వేడుకల్లో భాగంగా పేట్లబురుజులోని కార్ హెడ్‌క్వార్టర్స్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన సీపీ.. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేడు అత్యంత పవిత్రమైనదని, స్వాతంత్ర్యం కోసం ఎందరో

మిగతా 2లో

## ఘనంగా తెలుగు యూనివర్సిటీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన వైస్ చాన్సలర్ ఆచార్య డాక్టర్ వెల్దండ నిత్యానందరావు
- భారత రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలి
- రిజిష్ట్రార్ ఆచార్య డాక్టర్ కోట్ల హనుమంతరావు



# అర్ధరాత్రి అపదమిత్రులైన హైడ్రా డీఆర్ఎఫ్ సిబ్బంది

**మిరాలం చెరువులో చిక్కుకున్న 9 మందిని కాపాడిన హైడ్రా**





హైదరాబాద్, నవతరం: అర్ధరాత్రి హైడ్రా ఆపదమిత్ర పాత్ర పోషించింది. మిరాలం చెరువులో చిక్కుకున్న 9 మందిని హైడ్రా డీఆర్ఎఫ్ బృందం ఆదివారం అర్ధరాత్రి కాపాడింది. పాతబస్తీ జూ పార్కు దగ్గరలోని మిరాలం ట్యాంక్ లో చిక్కుకున్న వారిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చింది. వీరంతా మీరాలం ట్యాంక్ అభివృద్ధి పనుల్లో నిమగ్నమై ఉన్నవారు. మీరాలం ట్యాంక్ మీదుగా నిర్మించనున్న వంతెన కోసం సాయిల్ టెస్ట్ కు వెళ్లిన కార్మికులు , ఇంజనీర్లు. రోజులాగే ఆదివారం ఉదయం మిరాలం చెరువులోకి బోటు సాయంతో వెళ్లారు. సాయంత్రం చీకటి పడ్డాక తిరిగి రావాల్సి ఉండగా వాళ్ళు ప్రయాణించే బోటు ఇంజన్ ఫైల్ అయ్యింది. అప్పటికే చీకటి పడడంతో ఆందోళనకు గురయ్యారు. మెకానిక్ బృందానికి ఫోన్ చేయగా బోటు ఒడ్డుకు వస్తేనే ఇంజన్ మరమ్మత్తు చేయగలమని చెప్పారు. బోటును మెల్లగా నెట్టుకొద్దామని ప్రయత్నిస్తే చెరువులో దట్టంగా వున్న గుర్రపు డెక్క బోటు ను ముందుకు కదలనీయలేదు. ఒకపక్క చెరువులో ఉన్న మొసళ్ల భయం, మరోపక్క ఒడ్డుకు చేరే అవకాశం లేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని భయాందోళనకు గురయ్యారు. ఈ తరుణంలో డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం అందించారు. వెంటనే హైడ్రా డీఆర్ఎఫ్ కంట్రోల్ రూంకి ఫోన్ వచ్చింది. ఫోన్ అందుకోవడంతోనే అక్కడ మిరాలం చెరువు మధ్యలో చిక్కుకున్న వారితో హైడ్రా డీఆర్ఎఫ్ బృందం సభ్యులు మాట్లాడారు. హైడ్రా ఎస్ఎఫ్ఓ జమీల్, హైడ్రా రెస్క్యూ టీమ్ ఇంచార్జి స్వామి నేరుగా మాట్లాడి మేము బోటు తో వస్తాం రాత్రి ఎంత టైమ్ అయినా మిమ్ములను సురక్షితంగా బయటకు తీసుకొస్తాం అని ధైర్యం చెప్పారు. ఆందోళన చెందవద్దని నిరంతరం వాళ్లతో మాట్లాడారు. చీకటిగా ఉండడం గుర్రపు డెక్క ఎక్కువగా ఉండడంతో చెరువులో చిక్కుకున్నవారిని ఒడ్డుకు చేర్చడం కష్టమైంది. సెల్ ఫోన్ లైట్లతో చెరువులో చిక్కుకున్నవాళ్లు ఆచూకీ చెప్పగా, టార్చ్ లైట్లతో డీఆర్ఎఫ్ బృందాలు అతి కష్టమ్మీద అక్కడకు చేరుకున్నాయి. ముందుగా నలుగురిని డీఆర్ఎఫ్ బోటులో ఒడ్డుకు చేర్చారు. మిగిలిన వారిని కూడా తీసుకెళ్తాం కంగారు పడొద్దని చెప్పారు. రెండోసారి వెళ్లి మిగిలిన 5 గురుని తీసుకు వచ్చారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రాణాపాయ స్థితిలో వున్న తమను కాపాడిన హైడ్రా బృందాలకు ధన్యవాదాలు తెలిపారు. చాలా ఆందోళనకు గురయ్యాయమని.. నిరంతరం మాతో ఫోన్లో మాట్లాడుతూ ధైర్యం చెప్పడమే కాకుండా అర్ధరాత్రి వేళ తమని కాపాడారంటూ కితాబిచ్చారు. చీకటిలో ప్రమాదకర పరిస్థితుల్లో తమని కాపాడినందుకు ధన్యవాదాలు చెప్పారు. మిరాలం చెరువులోని మొసళ్ళున్నాయనే భయంతో చాలా ఆందోళనకు గురయ్యమని.. హైడ్రా బృందాలు కాపాడిన తీరు ఎంతో సాహసోపేతమైంది అంటూ కార్మికులు, స్థానికులు అభినందించారు.

# హైడ్రాలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**హైడ్రాలో ఘ?నంగా గణతంత్ర దినోత్స?వం**
**ప్రజాస్వామ్యానికి నియమనియంత్రణే భారత రాజ్యాంగం**
**హైడ్రా అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్య?**

హైదరాబాద్, నవతరం: -- స్వాతంత్ర్యం సాధించుకున్నాం. ప్రజాస్వామ్య దేశంగా అవతరించాం. స్వేచ్ఛాయుత జీవితాన్ని గడుపుతున్నాం.. మనం అనుభవిస్తున్న ప్రజాస్వామ్యానికి, స్వాతంత్ర్యానికి నియ?మ నియంత్రణలే భార?త రాజ్యాంగ ం-- అని హైడ్రా అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్య అన్నారు. హైడ్రా కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం జెండా వందనం చేసి పాపయ్యగారు మాట్లాడారు. నియమ నియంత్రణలు లేకపోతే.. ప్రజాస్వామ్యం గాడి తప్పుతుంది. బాధ్యత గల పౌరుడిగా మనం నిర్వహించాల్సిన విధులు, అనుసరించాల్సిన విధానాలను అందరూ తెలుసుకోవాల్సినవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని చదవాలని ఆయన సూచించారు. ప్రజలకు మెరుగైన జీవనాన్ని అందించా లనేది ప్రభుత్వ ఉద్దేశమని.. ఆ దిశగా పర్యావరణ హితమైన నగరంగా హైదరాబాద్‌ను హైడ్రా తీర్చిదిద్దుతోందన్నారు. ప్రభుత్వ భూములు, పార్కులు, చెరువులు, నాలాలు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాపాడుకున్న ప్పుడే.. ప్ర?కృతి వైపరీత్యాలను నియంత్రించగలమని వర్ల పాపయ్య అన్నారు.









పార్కుల?ను కాపాడి ప?చ్చ?ని వాతావ?ర?ణాన్ని, చెరువులు, నాలాలను రక్షించి వరదలను నియంత్రిస్తున్నామన్నారు. హైడ్రా అడిషనల్ కమిషనర్ ఆర్ సుదర్శన్, ఏసీపీలు తిరుమల్, ఉమా మ హేశ్వ?ర?రావు, రీజనల్ ఫైర్ ఆఫీస?ర్ జయప్రకాష్, డీఎఫ్‌వోలు య?జ్ఞ నారాయణగారు, గౌతమ్, ఏడీఎఫ్‌వో శ్రీ మోహన్ రావు, హైడ్రా ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఎఎఫ్‌వోలు ఇత?ర అధికారులు సిబ్బంది గణతంత్ర దినోత్స?వంలో పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ల సవరణ జీవోపై టీయూడబ్ల్యూజె హర్షం

హైదరాబాద్, నవతరం: డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణ జీవో నెంబర్ 103 పై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం హర్షం వ్యక్తం చేసింది. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ లు మాట్లాడుతూ గతంలో తీసుకువచ్చిన 252 జీవో పై టి యు డబ్ల్యూ జే చేసిన పోరాట ఫలితంగా జర్నలిస్టు సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవరణ జీవో తేవడం, అందులో ప్రధానంగా అందరి జర్నలిస్టుల మాదిరిగానే డెస్క్ జర్నలిస్ట్ సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీచేస్తామని చేస్తున్నారని స్పష్టం చేయడం ముదావహం అన్నారు. మండల స్థాయి లో లక్షన్నరకు పైగా జనాభా ఉన్నచోట అదనపు కార్డులు ఇస్తామని పేర్కొనడంతోపాటు కల్చరల్, స్పోర్ట్స్, సినిమా జర్నలిస్టులకు సైతం ప్రత్యేకంగా కార్డులు జారీ చేస్తానని ప్రకటించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జీవో మారడం టియుడబ్ల్యూజే సాధించిన విజయంగా వారు పేర్కొన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో వచ్చిన 239 జీవో ప్రకారం వచ్చినన్ని అక్రిడేషన్ కార్డులు ఈ సవరణ జీవో అనంతరం కూడా ఆ స్థాయిలో రావడంలేదని విషయం తేటతెల్లమైందన్నారు. కార్డుల సంఖ్య భారీగా తగ్గనున్న నేపథ్యంలో ప్రభుత్వం మరోసారి పునరాలోచన చేసి 239 జీవో ప్రకారం జారీ అయిన కార్డుల సంఖ్యనే వర్తింపచేయాలని కోరారు.

కేబుల్ చానల్స్, నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు మరోసారి మొండిచెయ్యి

గతంలో రాష్ట్రస్థాయిలో కేబుల్ ఛానల్ లకు 12 కార్డులు చొప్పున ఐ అండ్ పి ఆర్ ద్వారా జారీ చేశారని, ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఈ సవరణ జీవోలో కేబుల్ చానల్స్ అంశమే లేకపోవడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. యూనియన్ గా మా అభిప్రాయాన్ని చెప్పినప్పటికీ కేబుల్ చానల్స్ విషయంలో, నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఇచ్చే కార్డుల విషయంలో ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు. ఈ విషయమై సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ను వెంటనే కలిసి మరోమారు చర్చిస్తామని, అప్పటికీ స్పందించకపోతే ఈ రెండు అంశాలపై భవిష్యత్ కార్యాచరణ త్వరలో వెల్లడిస్తామన్నారు.

## దేశ భద్రతకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి

మహనీయులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. దేశ భద్రత కోసం వేలాది మంది పోలీసులు తమ ప్రాణాలను అర్పించారని పేర్కొన్నారు. ఇందుకోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజల భద్రతే తమ తొలి ప్రాధాన్యమని వివరించారు. పోలీసింగ్‌లో మానవీయ దృక్పథం ఉందన్న ఆయన.. విక్టిమ్, సిటిజన్ సెంట్రిక్ అప్రోచ్‌తో బాధితులకు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా బాధితుల ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు చేసే వ్యవస్థను దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో అమలు చేశామని గర్వంగా పేర్కొన్నారు.

మహిళలు, చిన్నారుల కేసుల్లో తక్షణ చర్యలు, 24/7 స్పందన ఉంటుందని తెలిపారు. యాప్ ద్వారా ప్రజల భద్రతను మరింత బలోపేతం చేస్తున్నామని సజ్జనార్ వివరించారు. కేసులు నమోదు చేయడమే కాదు.. బాధితులకు న్యాయం అందేవరకూ పోలీసులదే బాధ్యత అని స్పష్టం చేశారు. నేరాల నివారణెళి లక్ష్యంగా విధానాన్ని అనుసరిస్తున్నామన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో కఠిన చర్యలు తీసుకుంటున్నామని, అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ ద్వారా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సీపీ తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి చేశామని.. ప్రాణ రక్షణెళి ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు సీపీ. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై జీరో టాలరెన్స్ దిశగా కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రత్యేక నిఘా, వేగవంతమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల విశ్వాసమే పోలీసింగ్‌కు బలమని, శాంతి భద్రతల పరిరక్షణలో టెక్నాలజీ వినియోగాన్ని పెంచామని చెప్పారు. ప్రజల సహకారంతోనే సురక్షిత సమాజం సాధ్యమని ఆయన అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ విలువల పట్ల అందరూ నిబద్ధత చూపాలని తెలిపారు. చట్టం అందరికీ సమానమని, న్యాయం అందరి హక్కు అని సజ్జనార్ స్పష్టం చేశారు.

# ఘనంగా తెలుగు యూనివర్సిటీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



కూకట్పల్లి, జనవరి 26 (నవతరం): బాచుపల్లి సాయినగర్ పరిధిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య డాక్టర్ వెల్దండ నిత్యానందరావు 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని, విశ్వవిద్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన దేశానికి మార్గదర్శకమని, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. దేశంలో భిన్నత్వంలో ఏకత్వం, వివిధ జాతులు, మతాలు, కులాలు, పౌరహక్కులు అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని సామజిక న్యాయం జరగాలని రాజ్యాంగం అంబేద్కర్ రూపొందించారన్నారు. అలాగే గణతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య డాక్టర్ కోట్ల హనుమంతరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యూనివర్సిటీలో వివిధ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని, అలాగే యూనివర్సిటీ తరపున మైసూర్ లో జరిగే జాతీయస్థాయి క్రికెట్ క్రీడా పోటీలకు తరలి వెళ్తున్న క్రికెట్ జట్టుకు సారధ్యమయిస్తున్న స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ ఆర్.గోపాల్ తో పాటు క్రీడాకారుల జట్టును అభినందించారు. ఈ క్రికెట్ జట్టుకు దాతలు డీఎస్పీ మాదనం గంగాధర్ క్రికెట్ కిట్టును అందజేశారు. 2025-26 సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నమెంట్ ఫర్ మెన్ జనవరి 27 నుండి ఫిబ్రవరి 5వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో పార్టిసిపేట్ అయ్యే విశ్వవిద్యాలయానికి చెందిన వివిధ శాఖల విద్యార్థుల మధ్య విశ్వవిద్యాలయం పరిధిలోనే క్రికెట్ పోటీలు నిర్వహించి, అర్హులైన ప్రతిభ కలిగిన 15 మంది విద్యార్థులను ఎంపిక చేసి టోర్నమెంట్ కు పంపడం జరుగుతుందని, మొట్టమొదటిసారిగా విశ్వవిద్యాలయం తరపున పాల్గొనబోయే క్రికెట్ జట్టుకు విద్యార్థులు, సిబ్బంది, రిజిస్ట్రార్ మరియు వైస్ ఛాన్సలర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నేపథ్యంలో గోపాల్ ని రిజిస్ట్రార్ శాలువాతో సత్కరించి, ఘనంగా సన్మానించారు. ఈ క్రికెట్ జట్టులో డి.వాస్రామ్ కెప్టెన్, పి.ప్రవీణ్ - వైస్ కెప్టెన్, హెచ్.మనోజ్ - వికెట్ కీపర్, సి.వినోద్, ఎస్.సిద్ధార్థ, ఎం.అరుణ్ - వికెట్ కీపర్, సి.జీవన్ వికెట్ కీపర్, విజయ్ కుమార్, శ్రీనివాస్, ఆర్.శ్రీకాంత్, భరత్, మహేష్, రాజు, ఉదయ్ కుమార్, జె.వినోద్, తదితరులు పాల్గొంటారు.

# కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## టీయూడబ్ల్యూజే--ఐజేయు యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ



కుత్బుల్లాపూర్, జనవరి 26 (నవతరం): నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవాన్ని టీయూడబ్ల్యూజే ఐజేయు కుత్బుల్లాపూర్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు గొల్లపల్లి దయాకర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశభక్తి, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య ప్రాధాన్యతపై సందేశం ఇచ్చారు.భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవించాలని ఆయన పిలుపునిచ్చారు. మీడియా సమాజానికి మార్గదర్శిగా నిలవాలని, సత్యం, నైతికతతో కూడిన జర్నలిజాన్ని ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు, గౌరవ సలహాదారులు గుంటుపల్లి శేఖర్, మాజీ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్?తో పాటు యూనియన్ సభ్యులు పాల్గొని వేడుకలకు మరింత వైభవం చేకూర్చారు. గణతంత్ర దినోత్సవాన్ని ఐక్యత, దేశభక్తి భావంతో జరుపుకోవాలని పాల్గొన్న నాయకులు పిలుపునిచ్చారు.




సూరారం కాలనీలో నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ రాజేష్ ఆహ్వానం మేరకు జరిగిన గణ తంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ. ఈ కార్యక్రమంలో నాలెడ్జ్ స్కూల్ ప్రిన్సిపల్ అరుణ, బస్తీ వాసులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

- కుత్బుల్లాపూర్, నవతరం

# ఎమ్మెల్యే కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



కుత్బుల్లాపూర్, నవతరం: భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు కుత్బుల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కెఎం. గౌరీష్ ముఖ్యఅతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సదానంద్ చారి, మధుసూదన్ రెడ్డి, పప్పిరెడ్డి సురేందర్ రెడ్డి, భగవాన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నరేందర్, జగదీశ్వర్ రావు, రమేష్, రాజు ఎషబోయిన, చారి, అర్చున్ సాయి, కిరణ్ యాదవ్, సత్యనారాయణ యాదవ్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ హెచ్‌టి పత్తివిత్తనాలు

నారాయణపేట,నవతరం: జిల్లాలో రైతులను మోసం చేస్తూ నకిలీ హెచ్.టీ పత్తి విత్తనాలను అక్రమంగా విక్రయిస్తున్న వారిపై నారాయణపేట జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపారు. సోమవారం నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు.

ఆదివారం సాయంత్రం నారాయణపేట మండలం బండగొండ గ్రామం, కొత్తపల్లి మండలం భూనీడ్ గ్రామాలలో జిల్లా పోలీసు , టాస్క్ ఫోర్స్ ప్రత్యేక పోలీసు బృందం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా దాడులు నిర్వహించిందని పేర్కొన్నారు. ఈ దాడుల్లో సుమారు రూ. కోటి విలువైన 10 టన్నుల నకిలీ హెచ్.టీ పత్తి విత్తనాలను స్వాధీనం చేస్తుకున్నట్లు వెల్లడించారు.

# తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్

- మూడు ఎకనమిక్ జోన్లుగా రాష్ట్ర విభజన
- సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయింపు
- 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ
- ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందచేత
- గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

హైదరాబాద్,నవతరం: భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఎగరవేశారు .పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించింది.. ఈ డాక్యుమెంట్ హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని మూడు ఎకనమిక్ జోన్లుగా విభజించి, కీలక రంగాలకు ప్రత్యేకమైన జోన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయించినట్లు గవర్నర్ వెల్లడించారు. రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, గతేదాది బతుకమ్మ వేడుకలు గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాయని ఆయన పేర్కొన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు, ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందజేశామని గవర్నర్ తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. భూ వివాదాలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం తీసుకొచ్చామని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గ్రూప్-1, 2, 3 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన తెలిపారు. ఐటిఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చి, తెలంగాణను గ్లోబల్ స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. విద్యార్థు కు సమాన అవకాశా లు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని గవర్నర్ పేర్కొన్నారు. మహిళలను వ్యాపారం ేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని గవర్నర్ తెలిపారు. బ్యాంకుల ద్వారా మహిళలకు రూ.40 వేల కోట్లు సమకూర్చామని, మహిళలను పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ అ÷-దదె బస్సులకు ఓనర్లుగా చేశామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం.. 27 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం చేపట్టిందని గవర్నర్ తెలిపారు. తెలంగాణలో 1.30 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో 3.35 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హిల్ట్ పాలసీతో కాలుష్య పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తామని గవర్నర్ వెల్లడించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. అమెరికా పర్యటనలో ఉండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరుకాలేదు. సీఎం రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే సందర్భంగా తెలంగాణ ప్రజలకు సోషల్
మీడియా ద్వారా సందేశమిచ్చారు.

రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఈ రోజును భారతదేశ చరిత్రలో ముఖ్యమైన సందర్భంగా సీఎం అభివర్ణించారు.

# అక్రిడేషన్ జర్నలిస్టులు మాత్రమే ఉపయోగించుకోవాలి

హైదరాబాద్, జనవరి 25,నవతరం:
తెలంగాణ సూచనలలో వాహనాల ద్వారా అనధికారిక మరియు తప్పుదారి పట్టించే హెచ్ ఆర్ సి సంబంధిత శీర్షికలు, ప్రభుత్వ చిహ్నాలు, న్యాయవాది మరియు ప్రెస్ చిహ్నాలను ప్రదర్శించే ఐడిపి ఆర్ విభాగం మీడియా సంబంధాలు. రిఫరెన్స్ : రవాణా కమిషనర్ నుండి 20.01.2026 తేదీన జారీ చేయబడిన సర్క్యులర్ మెమో నెం.5207/ఆర్/2025. కర్ణాటక హైకోర్టు 2024 లో ఇచ్చిన తీర్పులో, 04.04.2025 న డబ్ల్యు.పి నెంబర్ .4635 లో ఇచ్చిన తీర్పులో, సెంట్రల్ మోటార్ వెహికల్ రూల్స్, 1989 లోని రూల్ 50 మరియు రూల్ 51 ను ఉల్లంఘించి రిజిస్ట్రేషన్ ప్లేట్లపై ఉంచిన అన్ని రకాల అనధికార జెండాలు, చిహ్నాలు, పేర్లు, చిహ్నాలు, స్టిక్కర్లు, సీల్స్, లోగోలను తొలగించాలని ఆదేశించిందని, మోటారు వాహనాలపై రిజిస్ట్రేషన్ మార్కుల ప్రదర్శన రూపం మరియు విధానానికి సంబంధించి మరియు మోటారు వాహనాల (డ్రైవింగ్) నిబంధనలు, 2017 లోని రెగ్యులేషన్ 36 కు సంబంధించి సిఎంవీ నిబంధనలలోని రూల్ 50 మరియు 51 ని కఠినంగా అమలు చేయాలని మంత్రిత్వ శాఖ సూచించిందని, దీని గురించి ప్రస్తావించారు. జెండాలు, చిహ్నాలు, పేర్లు, చిహ్నాలు (న్యాయవాది/ప్రెస్), స్టిక్కర్లు, సీళ్ళు, లోగోలు మరియు తప్పుదారి పట్టించే మానవ హక్కుల సంబంధిత శీర్షికల అనధికార వినియోగాన్ని అరికట్టడానికి రవాణా కమిషనర్ ఈ క్రింది చట్టపరమైన నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు. ఇవి ప్రజలను తప్పుదారి పట్టించి అధికారిక హోదాను పొందేలా చేస్తాయి. "సమాచార ఒ ప్రజా సంబంధాల శాఖ ద్వారా గుర్తింపు పొందిన గుర్తింపు పొందిన మీడియా సిబ్బందికి మాత్రమే వాహనాలపై "ప్రెస్" అనే పదాన్ని ఉపయోగించడానికి అనుమతి ఉంది. అనధికార వినియోగం అనుకరణకు సమానం. అన్ని సందర్భాల్లో, ప్రెస్ గుర్తులు రిజిస్ట్రేషన్ ప్లేట్లపై ప్రదర్శించబడవు. అందువల్ల, పైన పేర్కొన్న చట్టపరమైన నిబంధనను కఠినంగా అమలు చేయడం గురించి విస్తృత ప్రచారం చేయాలని మరియు జర్నలిస్టులు తమ జిల్లాల్లో ప్రెస్ చిహ్నాన్ని దుర్వినియోగం చేయడాన్ని అరికట్టాలని అందరు డి పి ఆర్ ఓలకు సూచించబడింది.

